COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : 04.08.2015
విజయవాడ

# పెన్షన్లు, నష్టపరిహారం అడిగితే అరెస్టులా?

**- సిపియం**

రాజధాని ప్రాంతంలో పనులు కోల్పోయిన వ్యవసాయ కార్మికులు పెన్షన్లు కావాలని, అసైన్డ్ భూముల రైతులు నష్ట పరిహారం కొరకు డిమాండ్‌చేస్తూ సి.ఆర్.డి.ఎ. కార్యాలయం వద్ద నేడు ధర్నా చేస్తున్న వారిని పోలీసులు దౌర్జన్యంగా అరెస్టులు చేసి అనుచితంగా వ్యవహరించారు. ఈ చర్యను సిపియం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

ఈ భూములను అనేక సంవత్సరాలుగా దళితులు సాగుచేసుకుంటున్నారు. అవి వారి స్వంత భూములు. ఆ భూములను స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం ఇంతవరకు వారికి నష్ట పరిహారం చెల్లించలేదు. ఆలోగా ఆ భూములలో పని చేసుకునే వ్యవసాయ కార్మికులకు పనులు లేకుండా పోయాయి. వీరికి ప్రతినెలా ఇస్తామన్న పెన్షన్ రూ.2,500/-లు 28వేల మందికి ఇవ్వాల్సివుండగా కేవలం 2వేల మందికి, అదికూడా ఒక నెల పెన్షన్ మాత్రమే చెల్లించారు.

ఫలితంగా కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్న పేదరైతులు, వ్యవసాయ కార్మికులు నేడు సి.ఆర్.డి.ఏ కార్యాలయం ముందు ధర్నా చేశారు. పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాము. అరెస్టయిన వారిలో సిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్ బాబూరావు, ఆ ఏరియా కార్యదర్శి రవి తదితరులున్నారు. తక్షణం వీరిని విడుదల చేయాలి. 28వేల మందికి 4నెలల పెన్షన్లు, రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని సిపియం డిమాండ్‌చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి